సిద్దిపేట సంగారెడ్డి మెదక్
గురువారం 05-3-2026 పేజీలు : 08



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు రూ.111 కోట్లు చెల్లింపులు

## జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి4 : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు జిల్లా వ్యాప్తంగా 5201 ఇందిరమ్మ ఇండ్లకు గాను 111 కోట్లు చెల్లించినట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ తెలిపారు. బుధవారం కౌడిపల్లి మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను మంజూరైన లబ్ధిదారులు త్వరితగతిన పనులు ప్రారంభించి, నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు...

మిగతా 7లో...



# మిషన్ భగీరథ నీరు రెండు రోజులు సరఫరా నిలిపివేత

- ప్రజలు ప్రజాప్రతినిధులు సహకరించాలి
- సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగభూషణం

మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి ) 04 మార్చి : వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని త్రాగునీటి సమస్యల పరిష్కారానికై సమ్మర్ యాక్షన్ ప్లాన్ తయారీకి పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మిషన్ భగీరథ. గ్రిడ్ మెదక్ నాగభూషణం ఒక ప్రకటనలో తెలిపారు. నీటి సరఫరా నిలుపుదలపై 05 మరియు 06 మార్చి తేదీలలో క్రింది ప్రాంతాలకు నీటి సరఫరా నిలిపి వేస్తున్నట్లు .మెదక్ నియోజకవర్గ పరిధిలోని 275 గ్రామీణ హాబిటేషన్లు, మెదక్ మరియు రామాయంపేట మున్సిపాలిటీలు.ఆందోలు నియోజకవర్గంలోని అల్లాదుర్గ్

మిగతా 3లో...

# కాళేశ్వరం మట్టికి కన్నం కబళిస్తున్న మట్టి మాఫియా

2లో..



# కాళేశ్వరం మట్టికి కన్నం.. కబళిస్తున్న మాఫియా





**నర్సాపూర్ (ప్రజాజ్యోతి):** మండలంలో మట్టి మాఫియా ఆగడాలు పరాకాష్టకు చేరాయి. రెడ్డిపల్లి, మంతూరు సరిహద్దుల్లోని కాళేశ్వరం ప్రాంతాన్ని అక్రమార్కులు తమ సొంత ఆస్తిగా భావిస్తూ అడ్డగోలుగా తవ్వేస్తున్నారు. పర్యావరణ చట్టాలను తుంగలో తొక్కి, జేసీబీల సహాయంతో మట్టి కొండలను కబళిస్తూ, టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తూ కాసుల కక్కుర్తిలో మునిగిపోయారు. **పట్టపగలే పంజా..** ఈ అక్రమ రవాణా దొంగచాటుగా ఏమీ జరగడం లేదు. సాక్షాత్తూ నర్సాపూర్ ప్రధాన కూడలి నుంచే భారీ టిప్పర్లు మట్టిని మోసుకెళ్తున్నాయి. ప్రతిరోజూ పదుల సంఖ్యలో వాహనాలు అధికారుల కళ్లముందే చక్కర్లు కొడుతున్నా, ఏ ఒక్క అధికారి ప్రశ్నించకపోవడం వెనుక ఉన్న మర్మమేమిటని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. **నిఘా నిద్ర.. మాఫియా భద్ర:** అక్రమార్కులకు కాళేశ్వరం ఒక అక్షయపాత్రలా మారింది. రాత్రింబవళ్లు తేడా లేకుండా సాగుతున్న ఈ దందాపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "మా కళ్లముందే సంపద కొల్లగొట్టబడుతుంటే.. రక్షణ కల్పించాల్సిన యంత్రాంగం నిద్రపోతోందా? లేక మాఫియాతో చేతులు కలిపిందా?" అని గ్రామస్తులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు మేల్కొనకపోతే, కాళేశ్వరం ప్రాంతం కేవలం మ్యాపులకే పరిమితమయ్యే ప్రమాదం ఉందని పర్యావరణ ప్రేమికులు హెచ్చరిస్తున్నారు.

# ఉపాధి హామీ పనుల ప్రారంభించిన సర్పంచ్ సుజాత శేకులు


**కొల్చారం (ప్రజాజ్యోతి ), మార్చి 4 :** మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని గ్రామ సర్పంచ్ కన్నబోయిన సుజాత షేకులు,ఉపసర్పంచ్ పెద్దల సత్యనారాయణ ,ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మితో కలసి బుధవారం కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మి మాట్లాడుతూ గ్రామంలోని జాబ్ కార్డు లో పేరు ఉన్న ప్రతి ఒక్కరూ ఉపాధి హామీని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మరియు ప్రతి ఒక్కరూ ఈ కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలి ఈ కేవైసీ ఉంటేనే ఉపాధి హామీ కూలీలకు తప్పనిసరి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు దూడి హరిత, పెద్దల రామవ్వ ,ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.



# రామాయంపేటను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

**చైర్మన్ గజవాడ లావణ్య**

**మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నూతన పాలకవర్గానికి ఘన సన్మానం**



**రామాయంపేట, మార్చి 04:** (ఆంధ్ర ప్రభ)ప్రజల ఆశయాలకు అనుగుణంగా రామాయంపేట పురపాలక సంఘాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, రాష్ట్రంలోనే ఆదర్శవంతమైనమున్సిపాలిటీగాతీర్చిదిద్దుతామని మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు ధీమా వ్యక్తం చేశారు. బుధవారం పట్టణంలోని రేణుక మాత ఆలయ ప్రాంగణంలో మున్నూరు కాపు సంఘం (బేడ-4) ఆధ్వర్యంలో నూతన పాలకవర్గ అభినందన సభను ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షులు బీర రామచంద్రం, కర్ల వెంకటి, మాజీ కౌన్సిలర్ దేమె యాదగిరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నూతన చైర్మన్ లావణ్య నాగరాజు దంపతులతో పాటు వార్డు కౌన్సిలర్లను సంఘ సభ్యులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో గెలిపించిన పట్టణ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. మున్నూరు కాపు సంఘం వారు తమను గౌరవించి సత్కరించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి బీర కిషన్, సహాయ కార్యదర్శి లాల నాగరాజు, కోశాధికారి బీర రాము, ఆడిటర్ బీర బిక్షపతి, బీర ఆంజనేయులు మరియు సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 12 వ వార్డు ప్రజలందరితో కలిసి హోలి సంబురాలు నిర్వహించిన కౌన్సిలర్ పులిమామడి మమత రాజు



**సదాశివపేట మార్చి 4 ప్రజాజ్యోతి:** పట్టణంలోని పాతకేరి 12 వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత రాజు బుధవారం నాడుతన వార్డు ప్రజలతో కలిసి ఉత్సాహంగా కోలాటంతో హోలీ రంగుల పండుగను సంతోషంగా కేరింతల నడుమ అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా 12 వ వార్డు కౌన్సిలర్ పులి మామిడి మమత మాట్లాడుతూ నా యొక్క వార్డు ప్రజలందరూ ఎల్ల వేళలా సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆ భగవంతుణ్ణి ప్రార్థించారు. ఇట్టి కార్యక్రమంలో వార్డు ప్రజలు మాధవి శశికళ, మాధవి, అరుణ, రాణి, అఖిల్, రాఘం అనిల్, గుణాకర్, తాలెల్మ రాము, సోమ శంకర్, అఖిల్, మనోజ్, చిన్న, మొదలగు వారు పాల్గొన్నారు.

# అస్సాంకామాఖ్యమాతను దర్శించుకున్న సదాశివపేట వాసులు



**సదాశివపేట మార్చ్ 4 ప్రజాజ్యోతి:** అత్యంత మహిమగల కామాఖ్యమాతను మంగళవారం నాడు సదాశివపేట వాసులు. అంకినపల్లి బసవరాజ్ ఆధ్వర్యంలో 34 మంది కలిసి ఉన్న బృందం శనివారం నాడు సదాశివపేట నుండి బయలుదేరారు. రెండు రోజుల రైలు ప్రయాణం తర్వాత అస్సాం రాష్ట్రం గౌహతి నగరానికి చేరుకుని అక్కడ రాత్రి బస చేశామని, మరుసటి రోజు బుధవారం ఉదయం 18 శక్తి పీఠాలలో ఒకటైన కామాఖ్య దేవిని దర్శించుకున్నామని ఆర్గనైజింగ్ బసవరాజు తెలిపారు. ఈ సందర్భంగా గౌహతి పట్టణంలో గల బ్రహ్మపుత్రా నదిలో స్నానం చేసి కొండపై ఉన్న మహా శివుడిని దర్శించుకున్నామని. అదేవిధంగా పూరి జగన్నాథ స్వామిని ఆ పరిసరాలలో ఉన్న ముఖ్యమైన చూడదగిన ప్రదేశాలను దర్శించి తిరిగి సదాశివపేటకు చేరుకుంటామని, ఆ భగవంతుడు మా యాత్ర ప్రయాణాన్ని సక్రమంగా జరిగేటట్టు చూడాలని కోరుకుంటున్నామని అన్నారు.. 15 సంవత్సరాలుగా సదాశివపేట పరిసర ప్రాంతాల నుండి తెలియని చాలామందికి దర్శనీయ స్థలాలతోపాటు జ్యోతిర్లింగాల దర్శనం గావించానని వారిని యాత్రలకు తీసుకు వెళ్లడంలో నా జీవితం ధన్యమైందని బసవరాజు అన్నారు. భగవంతుడు నాకు ఓపిక ప్రసాదించిన అంతకాలం ఈ యాత్రలు జరుగుతూనే ఉంటాయని తెలిపారు.

# ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో హోలీ సంబరాలు

**సంఘం అధ్యక్షుడు దిద్దిగే నాగేష్**





**సదాశివపేట మార్చి 4 ప్రజాజ్యోతి:** పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు దిద్దిగా నాగేష్ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో కామ దహనం నిర్వహించి. అనంతరం ఆర్యవైశ్య కుల బాంధవులు. స్నేహితులతో కలిసి ఆటపాటలతో రంగురంగుల రంగులను ఒకరినొకరు పూసుకుంటూ హోలీ సంబరాలను ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ అనాదిగవస్తున్న ఆచారాలప్రకారం కామ దహనం నిర్వహించి హోలీరంగులను వేసుకుంటూ పండుగ సంబరాలను స్నేహితులు కుల బాంధవులతో. దోస వాళ్ళ మధ్య జరుపుకోవడం జరుగుతుందన్నారు. కుల బాంధవులకు బంధుమిత్రులకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంబరాలలో ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు సాగర్. వంశీ .సతీష్ .కార్తీక్ .రాము. సంతోష్. కిరణ్ .సురేష్. అభి .సందీప్ .టింకు .తదితరులు పాల్గొన్నారు.

## ఆరు వార్డ్ లో వైబోపితంగా హోలీ సంబరాలు

**బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేణుమాధవ్ వేణుమాధవ్**



**సదాశివపేట మార్చి 4 ప్రజాజ్యోతి:**
సదాశివపేట ఆరో వార్డ్.కృష్ణ నగర్ కాలనీలో బుధవారం నాడు వైభవంగా హోలీ పండుగ జరిగింది. . బీజేపీ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు నెమలికొండ వేణు మాధవ్, మాజీ కౌన్సిలర్ గుండు రవి ల ఆధ్వర్యంలో హోలీ పండుగ సంబరాలను రంగురంగుల రంగులను పూసుకుంటూ స్థానిక సిక్కు సోదరులతో కలిసి సంప్రదాయబద్ధంగా తల్వార్ ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సోదర భావంతో జరుపుకునే పండుగలలో హోలీ పండుగ అని కాలనీ ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకలలోసంజీవని హనుమాన్. అధ్యక్షులు రాజ్ కుమార్, డాక్టర్ రమేష్, నారాయణ, శివాజి యూత్ అధ్యక్షులు రాము, బిక్షపతి, కొత్త రమేష్, ప్రభాకర్ రెడ్డి, మహంతయ్య స్వామి, నర్సింలు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

**తూప్రాన్ ఎస్ఐ గంగరాజు**

**తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చి 4:**తూప్రాన్ పట్టణంలోని గాంధీ చౌరస్తాలో సైబర్ భద్రతపై తూప్రాన్ పోలీసులు విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తూప్రాన్ ఎస్సై గంగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజలకు ఆన్‌లైన్ భద్రత, సైబర్ ముప్పులు మరియు వాటి నివారణ చర్యలపై సమగ్ర సమాచారం అందించారు.ప్రతి నెల మొదటి బుధవారం నిర్వహించే "సైబర్ జాగృతి దివాస్" కార్యక్రమంలో భాగంగా ఈ అవగాహన శిబిరం నిర్వహించారు. ఇందులో ఫిషింగ్ దాడులు, సైబర్ మోసాలు, నకిలీ కాల్స్, ఓటీపీ మోసాలు, బలమైన పాస్‌వర్డ్‌ల వినియోగం, సోషల్ మీడియా భద్రత మరియు సురక్షిత డిజిటల్ లావాదేవీలపై వివరంగా తెలియజేశారు.ఈ సందర్భంగా తూప్రాన్ ఎస్సై గంగరాజు మాట్లాడుతూ, ప్రజలు ఆన్‌లైన్‌లో అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత మరియు బ్యాంకింగ్ వివరాలను ఎవరికీ వెల్లడించవద్దని సూచించారు. అనుమానాస్పద లింకులు, కాల్స్ లేదా మెసేజ్‌లు వచ్చినప్పుడు వెంటనే స్పందించకుండా, 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని కోరారు.డిజిటల్ వేదికలను సురక్షితంగా మరియు బాధ్యతాయుతంగా వినియోగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సై యాదగిరి, తూప్రాన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




## మాటూరు గ్రామంలో భర్త వేధింపులకు మహిళ ఆత్మహత్య




**రాయికోడ్ మార్చి 04 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని మాటూరు గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. భర్త తెలుగు రాజు మద్యానికి బానిసై తరచు శివాని ని శారీరకంగా, మానసికంగా వేధించేవాడని,వేధింపులను తట్టుకోలేక మహిళ ఉదయం 9 గంటల సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో చనిపోయింది.మృతురాలి అన్న నాగలగిద్ద నర్సిములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై చైతన్య కిరణ్ తెలిపారు.

# మిషన్ భగీరథ నీరు రెండు రోజులు సరఫరా నిలిపివేత

**-ప్రజలు ప్రజాప్రతినిధులు సహకరించాలి - సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగభూషణం**







**మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి ) 04 మార్చి :**
వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని త్రాగునీటి సమస్యల పరిష్కారానికై సమ్మర్ యాక్షన్ ప్లాన్ తయారీకి పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మిషన్ భగీరథ. గ్రిడ్ మెదక్ నాగభూషణం ఒక ప్రకటనలో తెలిపారు. నీటి సరఫరా నిలుపుదలపై 05 మరియు 06 మార్చి తేదీలలో క్రింది ప్రాంతాలకు నీటి సరఫరా నిలిపి వేస్తున్నట్లు .మెదక్ నియోజకవర్గ పరిధిలోని 275 గ్రామీణ హాబిటేషన్లు, మెదక్ మరియు రామాయంపేట మున్సిపాలిటీలు.ఆందోలు నియోజకవర్గంలోని అల్లాదుర్గ్ మరియు టేక్మాల్ మండలాల 80 హాబిటేషన్లు.ప్రభావిత హాబిటేషన్ల సర్పంచ్‌లకు సంబంధిత మండల గ్రూపుల ద్వారా సమాచారం అందించబడిందని తెలిపారు.సర్పంచులు స్థానిక వనరుల ద్వారా నీటి సమస్యను పునరుద్ధరించే దిశగా చర్యలు తీసుకోవాల ని సూచించారు.సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగభూషణం మాట్లాడుతూ వచ్చే వేసవి దృష్ట్యా, 4 మరియు 5 తేదీలలో కింది ప్రివెంటివ్ మెయింటెనెన్స్ పనులు చేపట్టడం నిర్ణయించబడిందని తెలిపారు.90 మీాణ పెదరెడ్డిపేట ఔూ --





వివిధ నిర్వహణ పనుల నిమిత్తం1000 మి.మీ. డయా పైప్‌లైన్ లీకేజీల మరమ్మత్తు మరియు రాయిపహాడ్ ూనదీ= వద్ద స్లూయిస్ వాల్వ్ మరమ్మత్తు.అన్ని సివిల్ నిర్మాణాలు (ూనదీ=లు మరియు సంపులు) శుభ్రపరచడం. వంటివి చేపడుతున్నట్లు అలాగే యెల్లాపూర్ వద్ద 700 మి.మీ. డి ఐ స్లూయిస్ వాల్వ్ మరమ్మత్తుల 6 న సాయంత్రం 6 గంటల తరువాత పంపింగ్ పునః ప్రారంభించబడుతుందని తెలిపారు.

## నారాయణఖేడ్ మున్సిపాలిటీ అభివృద్ధిపై రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజసింహా తో చర్చ

**జహీరాబాద్ ఎంపి. సురేష్ కుమార్ శెట్కార్**

**కల్హే ర్. 4.మార్చి. ట్రప్రజా జ్యోతిః**
తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజరసింహతో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్, నారాయణ ఖేడ్ మున్సిపల్ ఛైర్మన్ నాగేష్ శెట్కార్ బుధవారం హైదరాబాద్లో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను మర్యాదపూర్వకంగా కలిశారు. ఖేడ్ మున్సిపాలిటీ పరిధిలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై మంత్రితో విస్తృతంగా చర్చించారు. పట్టణ ప్రగతి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరగా, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అందించే పథకాలు ప్రతి ఒక్క సామాన్య జనానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రోడ్లు ఇందిరమ్మ ఇండులు..మరియు ఎస్సీ ఎస్టీ బీసీ సబ్ ప్లాన్ సంబంధించిన వెనకబడిన వర్గాల వారికీ అన్ని రకాల లాభాలను చేకూర్చించడానికి ముందున్నామని తెలపడం జరిగింది. నారాయణఖేడ్ మున్సిపాలిటీలోని ప్రతి వీధిలో నీటి ఎద్దడి విద్యుత్ సరఫరా.రోడ్ల విస్తరణ మురికి నీటి నిలినిలువ లేకుండా. దోమల నివారణ. పచ్చని చెట్ల పెంపకం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి కృషి. అందించగలం. మంత్రి సానుకూలంగా స్పందిస్తూ నిధుల మంజూరుకు తగిన కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎల్లవేళలా సేవ చేయడానికి ముందు ఉంటామని ప్రతి ఒక్కరు తమ సమస్యలకు నేరుగా వచ్చి సమస్యలు తెలుపగలరని తెలిపారు.

## నూతన ఎంఈఓకు ఎంపీడీవో, సిబ్బంది శుభాకాంక్షలు

**రాయికోడ్ మార్చి 04 (ప్రజా జ్యోతి):**
మండల నూతన మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ)గా బాధ్యతలు స్వీకరించిన నర్సిములు గారిని మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) ఎండి షరీఫ్ గారు మరియు వారి కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో గారు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యా రంగ అభివృద్ధికి పరస్పర సహకారంతో పనిచేయాలని కోరారు.నూతన ఎంఈఓ గారు మాట్లాడుతూ మండలంలోని పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల నాణ్యమైన విద్య కోసం కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.



# గాంధీ విగ్రహాన్ని కించపరిచిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలి

**ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు మెడిశెట్టి శ్యామ్ రావు డిమాండ్**


మెడిశెట్టి శ్యామ్ రావు

మెదక్ (ప్రజాజ్యోతి ) మార్చి 04: జిల్లా కేంద్ర మైన మెదక్ లోని రాందాస్ చౌరస్తా లో గల గాంధీ విగ్రహాన్ని కి పెండ రాసి నెత్తిమీద చెప్పులు పెట్టడాన్ని మెదక్ ఆర్యవైశ్య సంఘం వ్యతిరేకిస్తూ మెదక్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, ఉద్యోగుల జేఏసీ పూర్వ చైర్మన్ మెడిశెట్టి శ్యామ్ రావు, జిల్లాకార్యదర్శి బచ్చు పార్థివనాథ్ తీవ్రంగా ఖండించారు,భారతదేశానికి శాంతియుత ఉద్యమంతో స్వాతంత్రం తీసుకు వచ్చిన ఒక మహానేత మరియు మన జాతిపిత విగ్రహానికి అవమానించడం యావత్తు మెదక్ పట్టణ ప్రజలతో పాటు ఆర్యవైశ్య సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు . ఇట్టి విషయంలో మెదక్ జిల్లా పోలీసులు వెంటనే స్పందించి నిందితులను కఠినంగా శిక్షపడేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆర్యవైశ్య సంఘం డిమాండ్ చేస్తున్నాం.లేనియెడల జిల్లా వ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా ఇట్టి విషయంలో ఉద్యమాల్ని ఉధృతం చేస్తామని తెలిపారు.

# సంగారెడ్డిలో హోలీ సంబరాల్లో పాల్గొన్న తూర్పు జయప్రకాశ్ రెడ్డి (జగ్గారెడ్డి)





తేదీ:04/03/2026 ప్రజా జ్యోతి: రంగుల పండుగ హోలీ సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని పలు కాలనీలలో ఏర్పాటు చేసిన హోలీ ఉత్సవాలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్ రెడ్డి (జగ్గారెడ్డి) పాల్గొని ఉత్సాహంగా సందడి చేశారు. స్థానిక యువకులు, పార్టీ శ్రేణులు, మహిళలు, అభిమానులతో కలిసి రంగులు చల్లుకుంటూ ఆనందోత్సాహాల మధ్య పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఆయన రాకతో వేడుకలకు మరింత ఉత్సాహం నిండింది.పలు కాలనీలలో తిరుగుతూ ప్రజలతో మమేకమైన జగ్గారెడ్డి, చిన్నారులతో కలిసి రంగులాడుతూ పండుగ సందేశాన్ని అందించారు. పెద్దలు, యువతతో స్నేహపూర్వకంగా మాట్లాడి వారి సమస్యలు, అభిప్రాయాలు తెలుసుకున్నారు. హోలీ పండుగ సమాజంలో ఐక్యతను, స్నేహాన్ని, పరస్పర గౌరవాన్ని పెంపొందించే పవిత్రమైన వేడుక అని పేర్కొన్నారు. భేదాభిప్రాయాలను మరచి అందరూ ఒకటిగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, “హోలీ పండుగ మన హృదయాలను రంగులతో నింపే ఆనందోత్సవం. మన మధ్య ఉన్న విభేదాలను తొలగించి ప్రేమ, సౌహార్ద్రం, ఐక్యతను బలోపేతం చేసే మహత్తర సందేశాన్ని ఈ పండుగ అందిస్తుంది. సమాజంలో శాంతి, సామరస్యాలు నెలకొని ప్రతి కుటుంబం సుఖశాంతులతో జీవించాలని కోరుకుంటున్నాను” అని తెలిపారు.యువత సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని, సేవా కార్యక్రమాల్లో ముందుండాలని సూచించారు. ప్రతి పండుగను సామాజిక చైతన్యానికి వేదికగా మార్చుకోవాలని, ప్రజల మధ్య సాన్నిహిత్యం పెంచుకోవాలని ఆకాంక్షించారు.ఈ హోలీ వేడుకల్లో కాలనీ కమిటీ సభ్యులు, యువ నాయకులు, మహిళలు, పెద్దలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగను ఘనంగా జరుపుకున్నారు. రంగుల మధ్య నవ్వులు, పాటలు, స్నేహపూర్వక సంభాషణలతో సంగారెడ్డి పట్టణం పండుగ వాతావరణంలో మునిగిపోయింది.చివరగా తూర్పు జయప్రకాశ్ రెడ్డి సంగారెడ్డి ప్రజలందరికీ హృదయపూర్వక హోలీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ రంగుల పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం, ఐక్యతను తీసుకురావాలని ఆకాంక్షించారు.

# పెళ్లి పీటల నుంచి స్మశాన వాటికకు-నవవధువు బలవన్మరణం

**-గోరింటాకు చేదరకముందే అనంత లోకాలకు**



నర్సాపూర్ (ప్రజాజ్యోతి): చేతికి పెట్టిన గోరింటాకు ఇంకా చెదరకముందే, అత్తారింట్లో అడుగుపెట్టిన వారం రోజులకే ఓ నవవధువు ‘తనువు’ చాలించిన విషాద ఘటన మండల పరిధిలోని చిన్నచింతకుంట గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. కొత్త జీవితాన్ని మొదలు పెట్టాల్సిన వధువు విగతజీవిగా మారడంతో రెండు కుటుంబాల్లో తీరని శోకం మిగిలింది. గ్రామానికి చెందిన వెంకటచారి అనే వ్యక్తితో గత నెల 25వ తేదీన స్వాతి (19) అనే యువతికి పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. వివాహ బంధంలోకి అడుగుపెట్టి పది రోజులు కూడా గడవకముందే, బుధవారం స్వాతి తన నివాసంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పెళ్లయిన కొద్దిరోజులకే ఈ దారుణం జరగడంతో అటు పుట్టింట్లో, ఇటు అత్తారింట్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# వేసవి కాలం తాగు నీటి సరఫరా పై యాక్షన్ ప్లాన్ ఏర్పాటు

**తీసుకోవాల్సిన జాగ్రత్తపై అధికారులతో అవగాహన. ఎమ్మెల్యే డాక్టర్. పి. సంజీవరెడ్డి**




కల్హే ర్. 4.మార్చి. ట(ప్రజా జ్యోతి: సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం వేసవి కాలంలో. ప్రధాన సమస్య నీటి మరియు విద్యుత్ సమస్యలపై స్థానిక అధికారులతో చర్చించారు ఎక్కడైనా ఎప్పుడైనా ఎలాంటి అవసరమైన వెంటనే అందుబాటులో ఉండి ప్రజలకు ఎలాంటి నీటి అసౌకర్యం గాని విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చూడాలి అలాగే అడవి నిల్వకించడానికి వేసవికాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు ఆయన మాట్లాడుతూ సింగూరు ప్రాజెక్టులో కేవలం ఎనిమిది టీఎంసీల నీరు మాత్రమే ఉందని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్లో మాట్లాడారు. సింగూర్లో నీరు లేని కారణంగా వేసవిలో నీటి సమస్య ఏర్పడుతుందన్నారు. ప్రజలకు నీటి సరఫరాలో ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ మేరకు యాక్షన్ ప్లాన్ ఏర్పాటు చేశామన్నారు.

# భూ సమస్యలు పరిష్కరించి రైతులను ఆదుకోవాలి

**విలేకరుల సమావేశంలో తెలంగాణ మంజీరా రైతు సమైక్య రాష్ట్ర అధ్యక్షులు తుమ్మలపల్లి పృథ్వీరాజ్.**



సదాశివపేట మార్చి 4 ప్రజాజ్యోతి: రైతుల భూ సమస్యలు పరిష్కరించి అన్ని విధాలుగా ఆదుకోవాలని తెలంగాణ మంజీరా రైతు అధ్యక్షులు తుమ్మలపల్లి పృథ్వీరాజ్ అన్నారు బుధవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించి ఆయన మాట్లాడుతూ..గతంలో ధరణిలో వచ్చిన అవకతవకలు భూభారతి తెచ్చిన కూడా ఇంతవరకు భూసమస్యలు పరిష్కారం కాలేదు కావున భూ సమస్యలు తొందరగా పరిష్కరించి రైతులను ఆదుకోవాలి,పంటలు నష్టపోయి రైతులు బాధలో ఉన్నప్పటికీ ఇంతవరకు రైతు భరోసా ఇయ్యలేదు కాబట్టి అతి త్వరలో రైతు బరోస విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు, సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు అర్హత కలిగిన రైతులకు మాత్రమే ఇచ్చి ఆదుకోవాలి,ఇంతవరకు రుణమాఫీ కానీ రైతులకు రుణమాఫీ కూడా మాఫీ చేయాలని కోరుతున్నా మన్నారు.బ్యాంకులో తీసుకున్న రైతు రుణాలు ఈ సంవత్సరం సరిగా పంటలు పండనందున రుణాలు చెల్లించమని ఇబ్బంది పెట్టకూడ చూడాలని, వచ్చే సీజన్లో కల్తీ విత్తనాలను అరికట్టాలిఅని ప్రభుత్వాన్ని కోరినారు. ఈ సమావేశంలో పాల్గొన్న రైతు సమైక్య నాయకులు వెంకట్ రావు, సంగన్న,అంజన్న, మహేశ్ పాటిల్,మాణయ్య మొదలైనవారు పాల్గొన్నారు.

# జీవుడే.. దేవుడు

**- దత్తగిరి పీఠాధిపతులు- ఆకట్టుకున్న బుర్రకథ**

**- బర్దిపూర్ చేరుకున్న రథయాత్ర**





జహీరాబాద్, మార్చ్ 04(ప్రజా జ్యోతి న్యూస్): ఝరాసంగం : ప్రతి జీవిలో దైవత్వం నిండి ఉందని, మనిషి తనలోని ఆత్మస్వరూపాన్ని తెలుసుకున్నప్పుడు, తనలోనే ఉన్న పరమాత్మను దర్శించినట్టే అవుతుందని. బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతులు 1008 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్, మహామండలేశ్వర్ సిద్ధేశ్వరా నందగిరి, ఆదిలక్ష్మి ఆశ్రమ పీఠాధిపతి దేవగిరి మహారాజ్ తెలిపారు. దేవుడు ఎక్కడో దూరంలో కాకుండా, ప్రతి హృదయంలో నివసిస్తున్నాడనే భావనే “జీవుడే దేవుడు” అనే సత్యాన్ని ప్రతి మనిషి గ్రహించాలన్నారు. శ్రీ దత్తగిరి మహారాజ్ వారి 47వ వార్షిక అమరతిథి సందర్భంగా చేపట్టిన పాదయాత్ర -- పల్లకి సేవ రథయాత్ర మంగళవారం రాత్రి జహీరాబాద్ కైలాసగిరి ఆలయానికి చేరుకుంది. ఈ సందర్భంగా శివాలయములో భక్తులకు ప్రవచనామృతాన్ని పీఠాధిపతులు అందించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా గురువారం జగద్గురులు శ్రీ ఆదిశంకరాచార్య ప్రతిష్ఠాపనకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని సూచించారు.. భక్తులకు ప్రముఖ వ్యాపారవేత్త, ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం, అల్లాడి నరసింహులు, నామ రవి కిరణ్ తదితరులు పట్టణానికి ప్రవేశించే ముందు పీఠాధిపతులకు, భక్తులకు ఘనంగా స్వాగతం పలికారు. రాత్రి శివాలయంలో అల్లాడి వీరేశం భక్తులు స్వామివారి పాదుకు లకు మహా రుద్రాభిషేకం నిర్వహించారు. వైదిక పాఠశాల విద్యార్థులు నిర్వహించిన దత్తగిరి మహారాజ్ బుర్రకథ పలువురిని ఆకట్టుకుంది. బుధవారం ఉదయం 6:00 గంటలకు పాదయాత్ర జహీరాబాద్ నుంచి బయలుదేరి దత్తగిరి కాలనీ, అల్లీపూర్, రంజుల్, మహీంద్రా కాలనీ, పస్తాపూర్, కృష్ణపూర్, మచ్నూర్ గ్రామాల మీదుగా బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో పూజ శ్రీ నందిని గిరి మాత, విశ్వగిరి మహారాజ్, సర్పంచ్ రాజు, కొండాపూర్ రాజు, వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

## 24వ వార్డులో ఘనంగా హోలీ సంబరాలు

**- బిజేపీ నాయకుడు పాలింకర్ సంతోష్**





**జహీరాబాద్, మార్చ్ 04(ప్రజా జ్యోతి న్యూస్):**నియోజకవర్గ పట్టణ పరిధిలోని 24వ వార్డులో బుధవారం బిజెపి నాయకుడు పాలెం కార్ సంతోష్ ఆధ్వర్యంలో హామాలి కాలనీలో ఘనంగా హోలీ సంబరాలు నిర్వహించారు. హోలీ పర్వదిన సందర్భంగా పట్టణంలో పలువురు ప్రముఖులను కలుస్తూ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ హోలీ వేడుకల్లో హిందూ ముస్లిం మధ్య స్నేహభావాన్ని పెంచేందుకు ముస్లిం సోదరులతో కలిసి హోలీ ఆడాను. ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హోలీ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, ఉత్సాహం వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఆత్మీయ మిత్రులతో హోలీ పండుగ సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్నేహభావం ఐక్యత మరింత బలపరిచేలా ఈ వేడుకలు నిర్వహించా మని పాలింకర్ సంతోష్ అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న పెద్ద తేడా లేకుండా కాలనీవాసులు స్నేహితులు కలిసి వేడుకలు నిర్వహించారు.

## పోలీస్ విధుల్లోనూ, క్రీడా రంగంలోనూ మెరుస్తున్న సాయి

**నిరుపేద కుటుంబం నుంచి జాతీయ స్థాయి క్రికెటర్ వరకు**

**జిల్లా ఎస్పీ చేతుల మీదుగా సన్మానం -- నగదు ప్రోత్సాహకం అందజేత**

మెదక్ (ప్రజాజ్యోతి ) మార్చి 04:
జాతీయ స్థాయి క్రికెట్ క్రీడాకారుడైన కానిస్టేబుల్ సాయి కుమార్‌ను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం ఘనంగా సన్మానించి నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. క్రీడా రంగంలో ఆయన సాధించిన విజయాలను గుర్తించి అభినందించారు. తిరుపతిలో ఇటీవల నిర్వహించిన సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్‌లో సాయి అద్భుత ప్రదర్శనతో జట్టును సెమీ ఫైనల్ వరకు చేర్చడంలో కీలక పాత్ర పోషించారు. అలాగే ఎలైట్ క్రికెట్ ప్రీమియర్ లీగ్‌లో తెలంగాణ పోలీస్ క్రికెట్ జట్టు విజేతగా నిలవడం లోనూ ఆయన ప్రధాన పాత్ర పోషించారు. ఈ విజయాలతో జిల్లా పోలీస్ శాఖకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తీసుకువచ్చారని ఎస్పీ ప్రశంసించారు. విధి నిర్వహణతో పాటు క్రీడా రంగంలోనూ రాణిస్తూ యువ పోలీస్ సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తున్న సాయి, నిరుపేద విద్యార్థులకు ఉద్యోగ మార్గదర్శకత్వం అందిస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శైలేందర్, ఎస్బీ ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, సీసీ రాజేందర్ పాల్గొన్నారు.




# హోతీ (బి) గ్రామంలో ఘనంగా ఇఫ్తార్ విందు

**- హాజరైన మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు**



**జహీరాబాద్, మార్చ్ 04(ప్రజా జ్యోతి న్యూస్):**
పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని 13వ రంజాన్ సందర్భంగా హోతీ (బి) గ్రామం లోని మహమ్మద్ అల్లావుద్దీన్ నివాసంలో ఇఫ్తార్ విందు మరియు ప్రత్యేక భోజన కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వ హించారు. పవిత్ర కార్యక్రమానికి జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనిస్ ముఖ్య అతిథిగా విచ్చేసి, ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస దీక్షను విరమించారు. ఈ వేడుకలో మున్సిపల్ కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, పాత్రికేయులు పెద్ద ఎత్తున భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనిస్ మాట్లాడుతూ.. రంజాన్ మాసం క్రమశిక్షణ, ఉపవాస దీక్షలతో పాటు దానధర్మా లకు, దాతృత్వానికి నిలయమని పేర్కొన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఎంతో పవిత్రంగా భావించే ఇటువంటి ఇఫ్తార్ కార్యక్రమాల్లో కలిసిమెలిసి పాల్గొనడం ద్వారా సమాజంలో మతసామరస్యం, సోదరభావం మరింతగా పెంపొందుతాయని వివరించారు. పేద, ధనిక అనే తారతమ్యం లేకుండా అందరూ ఒకే చోట చేరి ప్రార్థనలు చేయడం సమానత్వానికి నిదర్శనమని ఆయన కొనియాడారు. సమాజంలో ఐక్యతను చాటి చెప్పే ఇలాంటి కార్యక్రమాలకు పత్రికా ప్రతి నిధులు, ప్రజాప్రతినిధులు మద్దతుగా నిలవడం విశేషం. జహీరాబాద్ ఉర్దూ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సయ్యద్ జమీరుద్దీన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని పవిత్ర మాసంలో సామూహిక ఇఫ్తార్ ప్రాముఖ్యతను ఉద్ఘాటించారు. కులమతాలకు అతీతంగా ప్రజలందరూ శాంతిభద్రతలతో, ఆనందంగా జీవించాలని పలువురు వక్తలు ఈ వేదికగా ఆకాంక్షించారు. కార్యక్రమం చివరలో.. తమ ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనిస్, కౌన్సిలర్లు, జర్నలిస్టులు మరియు ఇతర అతిథులందరికీ కార్యక్రమ నిర్వాహకులు మహమ్మద్ అల్లావుద్దీన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా ఈ ఇఫ్తార్ విందును ఇంతటి విజయవంతం చేయడంలో సహకరించిన, పాల్గొన్న హోతీ (బి) గ్రామ ముస్లిం సోదరు లందరికీ ఆయన హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం అతిథులందరికీ ప్రత్యేక భోజన వసతి కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు ఈ ఇఫ్తార్ విందులో జహీరాబాద్ ఉర్దూ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సయ్యద్ జమీరుద్దీన్, మున్సిపల్ కౌన్సిలర్లు మొహమ్మద్ జహంగీర్, మొహమ్మద్ అక్రమ్, మహమ్మద్, మహమ్మద్ నిజాముద్దీన్, మోతిరామ్, ఫర్హాన్ ఖాద్రి, జహీరుద్దీన్ లతో పాటు జహీరాబాద్ పత్రికా రిపోర్టర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ మాఫియాకి చెక్..సామాన్యులకు శుభకరమైన వార్త అందించిన వైద్య రంగంలో ఏఐ విప్లవం



కల్వ ర్.4.మార్చి. టప్రజా జ్యోతిః
రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రత్యేక హెల్త్ పాలసీలు యొక్క అవగాహన ప్రతి ఒక్కరూ కలిగి ఉండడం మరియు ప్రతి ఒక్క హెల్త్ పాలసీ గురించి కంపెనీలు తమ తమ విధానాలను చెబుతాయి కానీ ఆచరణలో తక్కువగా ఉంటాయి అట్టి వాటిని పెట్టడానికి కేంద్ర ప్రభుత్వం కొత్త విధానాన్ని ఏయి దావా కనుకోవడం గొప్ప పరిణామం మార్పు కొరకు నేషనల్ హెల్త్ నడుము బిగించింది. దేశవ్యాప్తంగా అమలవుతున్న ఆయుష్మాన్ భారత్ పథకంలో పారదర్శకతను పెంచేందుకు నేషనల్ హెల్త్ అథారిటీ (ఎన్. హెచ్. ఏ ) నడుం బిగించింది.'నేషనల్ యాంటీ ఫ్రాడ్ యూనిట్' (ఎన్. ఏ. ఎఫ్. యు ) ద్వారా రంగంలోకి దిగిన ఏఐ ఇంజిన్లు..ఆస్పత్రులు పంపే ప్రతి క్లెయిమ్‌ను క్షుణ్ణంగా స్కాన్ చేస్తున్నాయి.అనవసరంగా రోగులను ఆస్పత్రులలో ఉంచుకోవడం, చికిత్స చేయకుండానే బిల్లులు వేయడం లాంటి మోసాలను ఈ వ్యవస్థ ఇట్టే పసిగడుతోంది. ఫలితంగా ప్రభుత్వం కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం కాకుండా కాపాడగలిగిందిగతంలో ఇన్సూరెన్స్ క్లెయిమ్ పరిష్కారానికి 15 నుండి 20 రోజుల సుదీర్ఘ సమయం పట్టేది. కానీ ఇప్పుడు టెక్నాలజీ పుణ్యమా అని కేవలం రెండు గంటల్లోనే క్లెయిమ్ ప్రక్రియ పూర్తవుతోంది.క్లౌడ్ డేటాను సెకన్లలో విశ్లేషించే ఏఐ, నిబంధనల ప్రకారం ఉన్న బిల్లులను వెంటనే ఆమోదిస్తుంది. అనుమానాస్పదంగా ఉన్న కేసులను మాత్రమే మానవ పర్యవేక్షణకు పంపి తనిఖీ చేయిస్తారు. దీనివల్ల ఆసుపత్రులకు చెల్లింపులు వేగంగా అందుతున్నాయి.ప్రభుత్వ ఆస్పత్రులలో ఉండే రద్దీ వల్ల డాక్టర్లు కంప్యూటర్ ముందు కూర్చుని ప్రిస్క్రిప్షన్లు టైప్ చేయడం ఒక పెద్ద సవాలుగా మారింది.దీనికి పరిష్కారంగా 'వాయిస్-టు-టెక్స్ట్' (వి. టీ. టీ ) సాంకేతికతను ప్రవేశపెట్టారు. డాక్టర్ పేషెంట్‌ను పరీక్షిస్తూ, ఏవైతే సూచనలు చేస్తారో, ఆ మాటలను ఏఐ నేరుగా డిజిటల్ టెక్స్ట్‌గా మారుస్తుంది.డాక్టర్లు టైప్ చేయాల్సిన అవసరం లేకుండానే, ప్రిస్క్రిప్షన్ ఆటోమేటిక్‌గా తయారై, హెల్త్ రికార్డుల్లో నిక్షిప్తమవుతుంది.ఈ ఏఐ టూల్స్ వల్ల వైద్యులకు డాక్యుమెంటేషన్ భారం గణనీయంగా తగ్గనుంది. సాధారణంగా ఒక డాక్టర్ తన సమయాన్ని రిపోర్టులు రాయడానికే ఎక్కువ కేటాయించాల్సి వచ్చేది.అయితే వాయిస్-టు-టెక్స్ట్ విధానం వల్ల ఆ సమయం ఆదా అవుతుంది. ఫలితంగా డాక్టర్లు రోగుల సమస్యలను మరింత ఓపిగ్గా వినేందుకు, మెరుగైన చికిత్స అందించేందుకు అవకాశం కలుగుతుందని వైద్యశాఖ అధికారులు భావిస్తున్నారు.ఈ వినూత్న మార్పులను నేషనల్‌లి ఇన్ఫర్మాటిక్స్ సెంటర్ (నిక్ ) అభివృద్ధి చేసిన 'ఈ-హాస్పిటల్'. ప్రజలకు ఉపయోగం అవుతుంది.



# వేసవిలో ఖేడ్ ప్రాంతం లో నీటి కొరత లేకుండా అధికారులు ప్రణాళిక సిద్ధం చేయాలి

**ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి**





**నారాయణఖేడ్ మార్చ్ 4 (ప్రజా జ్యోతి):**
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ అధికారులతో ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. నారాయణఖేడ్ నియోజకవర్గం వేసవి కాలంలో నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలో ప్రజలకు నీటి ఇబ్బందులు ఏర్పడకుండా చేయడానికి తీసుకున్న చర్యలు, ప్రస్తుత పరిస్థితి, భవిష్యత్తు ప్రణాళికలపై ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అధికారుల సమావేశంలో మాట్లాడుతూ. మిషన్ భగీరథ ద్వారా అందించే తాగునీటి సరఫరా వ్యవస్థలో నీటి లభ్యత, కాలువ-పైప్‌లైన్ల దుర్భేద్యాలు, పంపు సెట్ల పనితీరు, గ్రామాల స్థాయి నీటి ట్యాంకుల సామర్థ్యం గురించి వివరణ కోరారు. వేసవిలో నీటి కొరత, లీకేజీల వల్ల వృథాగా వెళ్తున్న నీటిని తగ్గించడానికి తీసుకోవాల్సిన శాస్త్రీయ చర్యల పై అధికారులను సూచనలు చేశారు. ఈ సమీక్ష ప్రకారం, మిషన్ భగీరథ ద్వారా సరఫరా అయ్యే నీటి గుణం, క్రమబద్ధ పంపిణీ, సమయానుకూల పనులు ఖచ్చితంగా జరిగేలా ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి గ్రామానికి అవసరమైన నీటి మొత్తం ప్రారంభం నుంచే సరఫరా అవుతుండేలా, వేసవి ఆరంభంలోనే ప్రత్యామ్నాయ యంత్రాలు, పంపు సెట్లు, రిజర్వ్ ట్యాంకుల స్థితిని ధృవీకరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు నీటి సమస్యలు ఏర్పడినట్లు నివేదించినప్పుడు 24 గంటల్లోనే స్పందించి, సమస్యను పరిశీలించి నిర్ణయం తీసుకునే విధంగా ఒక స్పెషల్ మోనిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమీక్ష ద్వారా వేసవి కాలంలో కూడా నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలో ప్రజలకు అవిచ్ఛిన్న పద్ధతిలో శుద్ధమైన తాగునీటిని అందించడానికి తీసుకునే చర్యలపైదృష్టి పెట్టారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ అధికారులు,ప్రజా ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# టీ.లింగంపల్లి ప్రాథమిక పాఠశాలకు కలర్ ప్రింటర్ బహుకరన

**-ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చదివించండి - పాలిటెక్నికల్ లైబ్రరీయన్ గోవింద్ రావు**



**ప్రజా జ్యోతి రేగోడు (మార్చ్ 4):**
రేగోడ్ మండలం టీ.లింగంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు కలర్ ప్రింటర్ ను మాజీ సర్పంచ్ దొండి రావు తనయులు సాఫ్ట్ వేర్ శాంరాయినోళ్ళ వైశాలి - పాలిటెక్నికల్ లైబ్రరీయన్ గోవింద్ రావు,విజన్ ఆంధ్ర అందోల్ నియోజకవర్గం జర్నలిస్ట్ సంతోష్ రావు బ్రదర్స్ ప్రాథమిక పాఠశాల కు కలర్ ప్రింటర్ ఉపాధ్యాయులు దినకర్ కు అందజేశారు. ఈ సందర్భంగా గోవింద్ రావు మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను బోధిస్తారని ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు క్రమశిక్షణతో ఉండేవిధంగా చూడాలని అన్నారు. గ్రామంలోని విద్యావంతులు చదువుకునే వారిని ప్రోత్సహం అందించాలని అన్నారు. అనంతరం పాఠశాల బృందం వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో శివాజీ రావు, జైపాల్ రెడ్డి,సుభాష్ రావు, ఓని ం, లింగవ్వ, చంద్రయ్య, అయ్యూబ్, అమృత్ రావు, దత్తురావు, అంజి, ఆమెర్, మల్లేశం, బస్వరాజ్, మైపాల్, దావీద్, శాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణఖేడ్ మున్సిపాలిటీ అభివృద్ధిపై రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజసింహ తో చర్చ. జహీరాబాద్ ఎంపి. సురేష్ కుమార్ శెట్కార్



**కల్హే ర్. 4.మార్చి. ట(ప్రజా జ్యోతి.:**
తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజరసింహతో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్, నారాయణ ఖేడ్ మున్సిపల్ ఛైర్మన్ నాగేష్ శెట్కార్ బుధవారం హైదరాబాద్లో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను మర్యాదపూర్వకంగా కలిశారు. ఖేడ్ మున్సిపాలిటీ పరిధిలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై మంత్రితో విస్తృతంగా చర్చించారు. పట్టణ ప్రగతి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరగా, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అందించే పథకాలు ప్రతి ఒక్క సామాన్య జనానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రోడ్లు ఇందిరమ్మ ఇండులు..మరియు ఎస్సీ ఎస్టీ బీసీ సబ్ ప్లాన్ సంబంధించిన వెనకబడిన వర్గాల వారికి అన్ని రకాల లాభాలను చేకూర్చించడానికి ముందున్నామని తెలపడం జరిగింది. నారాయణఖేడ్ మున్సిపాలిటీలోని ప్రతి వీధిలో నీటి ఎద్దడి విద్యుత్ సరఫరా.రోడ్ల విస్తరణ మురికి నీటి నిలినిలువ లేకుండా. దోమల నివారణ. పచ్చని చెట్ల పెంపకం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి కృషి. అందించగలం. మంత్రి సానుకూలంగా స్పందిస్తూ నిధుల మంజూరుకు తగిన కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎల్లవేళలా సేవ చేయడానికి ముందు ఉంటామని ప్రతి ఒక్కరు తమ సమస్యలకు నేరుగా వచ్చి సమస్యలు తెలుపగలరని తెలిపారు.

# వరిగుంతం లో ఘనంగా హోలీ సంబరాలు

**సామాజిక ఐక్యతకు నిదర్శనం హోలీ**



**కొల్చారం ( ప్రజాజ్యోతి ) మార్చి 04 :**
అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసే వేడుక ఈ రంగుల హోలీ పండుగ.. ప్రజల జీవితాలను సప్తవర్ణ శోభితం చేయాలని ఆకాంక్షిస్తూ బుధవారం వరిగుంతం లో యువకులు ఒకరి నొకరు రంగులు చల్లు కుంటూ గ్రామ ప్రజలందరికి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. చిన్న పెద్ద తార తమ్యం లేకుండా యువత రంగులు చల్లు కుంటూ సంబరాలు చేశారు. ఈ హోలీ పండుగ సామాజిక ఐక్యతకు నిదర్శనమన్నారు. కుల మత, వర్గ భేదాలు లేకుండా ఆనందంతో ఒకరికొకరు రంగులు పూసుకుంటూ ఉల్లాసంగా ఈ పండుగను జరుపుకున్నారు . ఈ సంబరాలలో జోగిపేట బుచ్చయ్య , భూతిపురం శ్రీనివాస్ , తిమ్మాయిగారి మహేందర్ ,వడ్ల విట్టల్ , మంగళి ప్రభాకర్ , జోగిపేట ఉపేందర్ , మంగళి భాస్కర్ , పాల్వంచ మహేందర్ , బోడ రాజు , భూతిపురం శేఖర్ , బోర్లపు హరీష్ తదితరులు ఉన్నారు.

# గ్రామ అభివృద్ధికి ముందడుగు

# కొత్త సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం

**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చ్ 04:**
శివ్వంపేట మండలంలోని కొంతాన్‌పల్లి గ్రామంలో గ్రామాభివృద్ధి లక్ష్యంగా కొత్త సీసీ (సిమెంట్ కాంక్రీట్) రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ పనులు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎమ్‌జీఎన్ఆర్ఈజీఎస్) నిధులతో చేపట్టబడుతున్నాయి. నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారంతో గ్రామంలోని పలు వార్డుల్లో ఈ అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గ్రామ సర్పంచ్ శ్రీమతి చింతల విజయ వెంకట్రామిరెడ్డి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను తన సమస్యగా భావించి, గ్రామాన్ని సమస్యల రహితంగా అభివృద్ధి చేయడం తన ముఖ్య లక్ష్యమని తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బొల్లారం కుమార్ ముదిరాజ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సెక్రటరీ రాధిక, వార్డు సభ్యులు ఉప్పరి సంతోష్ ముదిరాజ్, గుండు అంజమ్మ వెంకటేష్, గుండు వేణుగోపాల్, సారా శంకర్ లాల్, గొల్ల నాగరాణి యాదగిరి, గొల్ల కవిత రమేష్, చింతల శ్రీనివాస్ రెడ్డి, గ్రామ ప్రజలు, నాయకులు, సీవీఆర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో మౌలిక వసతుల మెరుగుదల దిశగా ఈ సీసీ రోడ్లు కీలక పాత్ర పోషించనున్నాయి గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు



# పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీ డబ్బులు వెంటనే చెల్లించాలి

**పాత పద్ధతిలో ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి. వి బి జి రామ్ జి పథకాన్ని రద్దు చేయాలి.**

**సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్.**




సదాశివపేట మార్చి 4 ప్రజాజ్యోతి:మండలంలో ఉన్న కంబాలపల్లి రేజింతల్ గ్రామాల్లో సిపిఎం నాయకత్వం పర్యటన చేసి ఉపాధి కూలీల సమస్యలను తెలుసుకోవడం జరిగింది. సమస్యలను తెలుసుకొని స్థానిక ఎంపీడీవో అయినా కొండ లక్ష్మి కి బుధవారం సిపిఎం బృందం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి జ ప్రవీణ్ కుమార్ ఏరియా కమిటీ సభ్యులు రమేష్ గౌడ్ భూషణం లు మాట్లాడుతూ సదాశివపేట మండల పరిధిలో నెల రోజుల నుండి ఉపాధి హామీ పనులు జరుగుతున్న నేటికీ కూలీ డబ్బులు రాలేదని కూలీలందరూ ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు. పని ప్రదేశాల్లో మంచినీటి సౌకర్యం టెంటు ఉపాధి కూలీలకు పనిముట్లు మెడికల్ కిట్లు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఇటీవల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మార్చి దాని స్థానంలో వి బి జి రాంజీ చట్టాన్ని తీసుకురావడంతో ఈ చట్టం వలన ఉపాధి కూలీలకు తీవ్ర నష్టం జరుగుతుందని వారు అన్నారు. ఈ చట్టం వలన ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే కుట్ర జరుగుతుంది అన్నారు ప్రతి రోజు రెండుసార్లు ఫోటో దిగాలని నిబంధనతో సిగ్నల్ సరిగా రాకపోవడం వలన కూలీలకు ఉపాధి పనులు చేసినప్పటికీ కూలి డబ్బులు రావడం లేదు అన్నారు. పాత పద్ధతిలోనే ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సదాశివపేట మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో తక్షణమే ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు . పనిచేసిన కూలీలకు తక్షణమే కూలి డబ్బులు ఇవ్వాలని లేనియెడల ఉపాధి కూ లీలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు గొల్ల నర్సింహులు బోధి సత్యనారాయణ గోవర్ధన్ రామ్ రెడ్డి గోపాల్ ప్రభు చంద్రయ్య వెంకటేశం మనీలా అమృతమ్మ జులేఖ రాములమ్మ అనిత తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ లో గాంధీ విగ్రహానికి అవమానం

**దుండగులను శిక్షించాలని డిమాండ్**



**మెదక్ (ప్రజాజ్యోతి ) మార్చి 04:** మెదక్ పట్టణం రాందాస్ చౌరస్తా లో ఉన్న గాంధీ విగ్రహనికి పశు వుల పెడ కోట్టి ముఖం పై రాళ్ళ తో పగుల కొట్టి తలపై చెప్పులు పెట్టిన గుర్తు తెలియ దుండగులు వెంటనే అరెస్టు చేయాలని అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు నల్ల కండువాలు వెసుకుని రాందాస్ చౌరస్తాలో ధర్నా రాస్తా రోకో నిర్వహించారు.. ఈ సందర్భంగా అరగంట పాటు ట్రాఫిక్ స్తంభించింది.. జాతిపిత మహాత్మా గాంధీని అవమానపరిచిన గుర్తు తెలియని దుండగులను వెంటనే అరెస్టు చేయాలని మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, కానుగు భూపతి రాజ్,మాజీ చైర్మన్ చంద్ర పాల్ లు డిమాండ్ చేశారు. అనంతరం అఖిల పక్ష నాయకులు గాంధీ విగ్రహాన్ని నీటితో శుద్ధి చేసి మెదక్ పట్టణ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. సంఘటన స్థలానికి మెదక్ పట్టణ సీఐ మహేష్ చేరుకుని గాంధీ విగ్రహాన్ని రాందాస్ చౌరస్తాలో ఉన్న సిసి కెమెరాలను పరిశీలిస్తున్నారు.నిరసనలో కౌన్సిలర్ తోడ్పునూరి శివ రామకృష్ణ,రాగి అశోక్,మ్యాడం బాలకృష్ణ, నర్వ లక్ష్మి నారాయణ గౌడ్,,కొండా శ్రీనివాస్, పురం వెంకట్ నారాయణ, మేడి శెట్టి శంకర్,తదితరులు ఉన్నారు.

# ప్రజా సేవ కోసం పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసే నాయకులకు పదవులు దక్కుతాయి

**ఘనంగా ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు జన్మదిన వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ నాగేష్ శెట్కార్**



**నారాయణఖేడ్ మార్చ్ 4 (ప్రజా జ్యోతి):** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మున్సిపల్ లోని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ స్వగృహంలో ఖేడ్ మున్సిపల్ చైర్మన్ నాగేష్ శెట్కార్ నియోజికవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు గారిచే కేక్ కాట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఖేడ్ మున్సిపల్ చైర్మన్ నాగేష్ శెట్కార్ మాట్లాడుతూ.....ప్రజా సేవ కోసం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసే నాయకులకు పదవులు దక్కుతాయని తెలిపారు. పేద ప్రజల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న 6 గ్యారంటీలు పేద ప్రజలకు వరంల పనిచేస్తున్నాయన్నారు. రానున్నరోజులుఇంటిఇంటికికాంగ్రెస్ఫలాలుఅందిస్తామనితెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం లోనే పేదరిక నిర్మూలన సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమం నాగల్గిద్దా మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్ రావు పటేల్, మనూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్ పటేల్ , తిమపూర్ సర్పంచ్ గోరక్ పటేల్, పండరి, న్యాయవాది డ్యానియల్, నారాయణాఖేడ్ నియోజికవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ నందు,చప్తా కే ఉపసర్పంచ్ బస్వరాజ్, మాజీ సర్పంచ్ గంగయ్యస్వామి,పెద్ద శంకరం పేట్ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భాను గౌడ్,శివ కుమార్,కొండల్ రెడ్డి,భూసి రెడ్డి,మొయినొద్దీన్ కురేసి,సాయిలు,మైపాల్ రెడ్డి, రాజేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు 111 కోట్లు రూపాయలు చెల్లింపులు

**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**






**కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి4 :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు జిల్లా వ్యాప్తంగా 5201 ఇందిరమ్మ ఇండ్లకు గాను 111 కోట్లు చెల్లించినట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ తెలిపారు. బుధవారం కౌడిపల్లి మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను మంజూరైన లబ్ధిదారులు త్వరితగతిన పనులు ప్రారంభించి, నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ప్రతివారం ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల బిల్లులను చెల్లిస్తున్నట్లు వివరించారు. జిల్లావ్యాప్తంగా వివిధ దశల్లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ కృష్ణ ఎంపీడీవో శ్రీనివాస్ ఉప సర్పంచ్ శ్వేతా మల్లికార్జున్ గౌడ్ పంచాయతీ సెక్రెటరీ వెంకటేశం నాయకులు పాషా కిషోర్ గౌడ్ హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

# భక్తుల సౌకర్యార్థం ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు

**-- దాత యేలకంటి సత్యనారాయణ గుప్తాకు దేవస్థానం కృతజ్ఞతలు**





**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చ్ 04:** శివ్వంపేట మండలం సికింద్లాపుర్ గ్రామంలో స్వయంభుగా వెలిసిన సికింద్లాపుర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో భక్తుల సౌకర్యం,భద్రతను దృష్టిలో ఉంచుకొని సికింద్లాపురం దేవస్థానంలో కోతుల బెడద నివారణ కోసం ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు చేయడం జరిగింది.భక్తులు కోరిన వెంటనే స్పందించి ముందుకు వచ్చిన దాత శ్రీ యేలకంటి సత్యనారాయణ గుప్తా, (హైదరాబాదు)సికింద్లాపురం వాస్తవ్యులు,స్వచ్ఛందంగా ఈ సేవను అందించారు.దేవాలయ ప్రాంగణంలో కోతుల ఇబ్బందుల వల్ల భక్తులు పూజలు,దర్శనాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో,భక్తుల రక్షణ మరియు సౌకర్యార్థం ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు చేయడం ద్వారా సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించారు.ఈ ఏర్పాటుతో భక్తులు మరింత భద్రతతో స్వామివారిని దర్శించుకునే అవకాశం కలుగుతోంది భక్తులు సంతోషం వ్యక్తం చేశారు,ఈ సందర్భంగా దేవస్థానం ఈవో (కార్యనిర్వహణ అధికారి),అర్చక సిబ్బంది తరఫున దాత యేలకంటి సత్యనారాయణ గుప్తాకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.వారి సేవా భావాన్ని కొనియాడుతూ,స్వామివారి అనుగ్రహం వారికి మరియు వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.భక్తి,సేవా స్ఫూర్తి కలిగిన దాతలు సమాజానికి ఆదర్శమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.

# విజయవంతంగా ముగిసిన మెదక్ స్పోర్ట్స్ యూత్ మీట్

**- మై భారత్ యువ భారత్ యువజ్యోతి అధ్వంలో కొనసాగిన ఆటలు,**

**-ఆరు ఈవెంట్లలో ప్రతిభ చాటిన క్రీడాకారులు- క్రీడలు ఆరోగ్యానికి ఆనందానికి సమైక్యకు సంకేతాలు**

**- జిల్లా ఫుట్బాల్ ఉపాధ్యక్షుడు సత్యనారాయణ- నేను ఫుట్బాల్ పేర్ని చిన్నప్పటి నుంచి ఆడి ఆరోగ్యంగా ఉన్నాను**

**-బహుమతి ప్రధానం లో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ దేవుని రాజు**



**ప్రజా జ్యోతి రామాయంపేట మార్చి 4ః**
రామాయంపేట పట్టణంలో మార్చి రెండో తారీకు నుండి మూడో తారీకు వరకు కేంద్ర ప్రభుత్వ యువజన సర్వీసుల క్రీడల ఆవరణ శాఖ మైభారత్ యువభారత్ తరపున జరిగిన ఆరు ఈవెంట్లు వాలీబాల్ బాయ్స్ కబడ్డీ గర్ల్స్ ఫోర్ హండ్రెడ్ మీటర్ రన్నింగ్ బాయ్స్ వన్ హండ్రెడ్ 200 మీటర్స్ గర్ల్స్ రన్నింగ్ సెటిల్ బాయ్స్ ఫుట్బాల్ బాయ్స్ తో నిర్వహించిన ఈ క్రీడలు పాటు విజయవంతంగా జరిగాయని నిర్వాహకుడు సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతివెంట్లను వంద మంది క్రీడాకారులు పాల్గొన్నార నీ తెలిపారు ఈ కార్యక్రమంలో వాలీబాల్ క్రీడను జిల్లా మై భారతి యువభారత్ కోఆర్డినేటర్ రంజిత్ రెడ్డి ప్రారంభించి ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యువజనులకు యువతులకు విద్యార్థులకు అనేక కార్యక్రమాలను అందిస్తుందని అన్నారు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు మూడో తారీఖున జరిగిన బహుమతి ప్రధాన కార్యక్రమాన్ని జిల్లా ఫుట్బాల్ ఉపాధ్యక్షుడు సత్యనారాయణ అందించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలు ఆనందానికి మనోవికాసానికి ఆరోగ్యాన్ని అందిస్తాయన్నారు 41 సంవత్సరాలు నుండి స్థానిక యువజ్యోతి స్పోర్ట్స్ అండ్ యూత్ క్లబ్ క్రీడల శిక్షలను క్రీడలను నిర్వహిస్తుందన్నారు. ఇప్పటివరకు కొన్ని వేల కార్యక్రమాలను క్రీడా పోటీల నిర్వహించిందన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ కౌన్సిలర్ దేవుని రాజు పాల్గొని బహుమతులు అందజేసి ఆయన మాట్లాడుతూ తాను చిన్నప్పటినుండి కూడా ఫుట్బాల్ ఆడాలని యువజ్యోతి లోని ఆటోల అభివృద్ధి జరుగుతుందని అన్నారు .ఈ పోటీలలో వాలీబాల్ మొదటి బహుమతి ఖాజాపూర్ తండా యూత్ క్లబ్ గెలుచుకోగా రెండో బహుమతి మంజీరా పాఠశాల టీం గెలుచుకున్నది. బాలికల కబడ్డీలో మెదక్ గర్ల్స్ కాలేజీ మొదటి బహుమతి గెలుచుకోగా రెండో బహుమతి కూడా వారే ఏ టీం పశపరచుకున్నది. తృతీయ బహుమతి రామాయంపేట డిగ్రీ కాలేజ్ బాలికలు సాధించారు. రన్నింగ్ లో మెదక్ డిగ్రీ కాలేజీ విద్యార్థులు మొదటి రెండవ బహుమతులను గెలుచుకున్నారు. బాయ్స్ లో మంజీరా కాలేజ్ రెండో స్థానంలో హై స్కూల్ విద్యార్థి సాధించాడు ఫుట్బాల్ పోటీలలో హాస్టల్ టీం రెండో స్థానంలో యువజ్యోతి టీం మొదటి స్థానంలో నిలిచింది. షెడ్యూల్ పోటీలలో బన్ను అండ్ టీం మొదటి స్థానంలో హాస్టల్ అంజి టీం రెండో స్థానాన్ని సాధించారు. వీరందరికీ కూడా బహుమతులను మాజీ కౌన్సిలర్ దేవుని రాజు తో పాటు జిల్లా ఫుట్బాల్ ఉపాధ్యక్షుడు సత్యనారాయణ అందజేశారు.



# విద్యుత్ లైన్‌మెన్ల సేవలు వెలకట్టలేం

**-విద్యుత్ శాఖ ఏఇ సుమన్**



**బయ్యారం,మార్చి 4. ప్రజా జ్యోతిః**
బయ్యారం మండలంలో లైన్ మెన్ దినోత్సవం సందర్భంగా కొత్తపేట సబ్ స్టేషన్ లో విద్యుత్ శాఖ ఏఇ సుమన్ ఆధ్వర్యంలో లైన్ మెన్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా లైన్ మెన్ యొక్క విధులు బాధ్యతలు తెలియజేసుకుంటూ,కాలానికి అతీతంగా వినియోగదారులకు సేవలు అందించడానికి విద్యుత్ శాఖలో పనిచేస్తున్నటువంటి లైన్ మెన్ లకు, ఇతర సిబ్బందిని ఘనంగా సత్కరించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ సందీప్,వీరభద్రం సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్,ఉపేందర్ లైన్ ఇన్స్పెక్టర్, ఏఎల్ఎంలు నరేందర్,సాగర్,అశోక్, అనిల్ బాబు,శంకర్,సురేష్,ఆర్టిజన్ శ్రీనివాస్,అన్మాండ్ వెంకన్న,సురేష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రాశీరెడ్డి వెంకట్ రెడ్డి 10 వ వర్థంతి కార్యక్రమంలో పాల్గొన్న బయ్యారం టౌన్ అధ్యక్షులు



**బయ్యారం ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతిః**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం బుధవారం కొత్త లింగాల క్రాస్ రోడ్ లో గల ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రివర్యులు పేదల పెన్నిధి దివంగత నేత రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి 10, వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారి విగ్రహానికి పుష్పంజలి ఘటించిన బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, ఇల్లందు మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోశం వెంకటేశ్వర్లు, ఈ కార్యక్రమంలో కామేపల్లి మాజీ ఎంపీటీసీ రాంరెడ్డి జగన్నాథరెడ్డి, కామేపల్లి మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యం తదితరులు పాల్గొన్నారు.

# హోలీ వేడుకలకు దూరంగా గ్రామ ప్రజలు

**ఘనంగా శ్రీలక్ష్మి తిరుపతమ్మ తల్లి ప్రభ బండ్ల జాతర**



**డోర్నకల్ మార్చి 4 ప్రజా జ్యోతి:-**
డోర్నకల్ మండలం ములకలపల్లి గ్రామంలో.గోపయ్య, స్వామి సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ, అంకమ్మ, తల్లికి గ్రామ ప్రజలు ప్రభ బండ్ల,లతో భారీ ఊరి ఊరేగింపుగ అంగరంగ వైభవంగా నృత్యాలు చేస్తూ భక్తి శ్రద్ధలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసి మొక్కులు చెల్లించుకున్నారు. మార్గశుద్ధ పౌర్ణమి రోజున శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామికి కళ్యాణం అనంతరం. హోలీ పండుగ రోజున, వేడుకలకు దూరంగా ఉంటూ గ్రామ ప్రజలు ప్రభ బండ్ల తో ఆలయం చుట్ట ప్రదక్షణలు చేసి మొక్కులు చెల్లించుకున్నారని. ఈ ఆనవాయితీగా మా పూర్వీకుల నుండి వస్తున్నది వారు తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రజలు కలిసి కట్టుగా హోలీ వేడుకలకు దూరంగా ఉంటూ ఈ వేడుకల్లో పాల్గొన్నారు చేప్పారు. శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి.. అంకమ్మ తల్లి దీవెనలతో గ్రామ ప్రజలు సంతోషంగా ఉండాలని తెలిపారు..ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డీఎస్ కళావతి జగదీష్, ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# గౌని ఉప్పలయ్య భౌతిక కాయానికి నివాళులర్పించిన బయ్యారం సర్పంచ్

**బయ్యారం మార్చి 4 ప్రజా జ్యోతిః**
బయ్యారం మండల కేంద్రంలో గంగా బజార్ చెందిన గౌని ఉప్పలయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ నిన్న సాయంత్రం మరణించారు విషయం తెలుసి బయ్యారం సర్పంచ్ గుగులోత్ శాంతి, కిషన్ నాయక్ అక్కడికి చేరుకొని గౌని ఉప్పలయ్య భౌతిక కాయానికి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ **కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏనుగుల ఉమా రంజిత్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య యాదవ్, వార్డు సభ్యురాలు బట్టు ఉమాదేవి,నందగిరి భద్రయ్య,పులి మల్లయ్య, తుపాకుల సతీష్,నందగిరి భద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.**

